రీసర్వే సరిహద్దు రాళ్లు

త్వరగా ఏర్పాటు చేయాలి

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో రీసర్వేకు సంబంధించిన సరిహద్దురాళ్లను త్వరగా ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ల్యాండ్ సర్వే ఎడిని ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుండి తహశీల్దార్లతో రీసర్వేకు సంబంధించిన సరిహద్దు రాళ్ల ఏర్పాటు, స్పందన, మీ సేవల గురించి జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, డిఆర్ఒనాగేశ్వరరావుతో కలిసి రివ్యూ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వేకు సంబంధించి మొత్తం 99454 సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేయాల్సి ఉన్నదని, ఇందులో 89 వేల రాళ్లను ఏర్పాటు చేశారని మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తిచేయాలని ల్యాండ్ సర్వే ఏడిని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో అందిన దరఖాస్తులు రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. రీ ఓపెన్ అయితే ఎందుకు రీఓపెన్ అవుతున్నాయని, ఏ విధంగా పరిష్కరించాలనే దానిపై దృష్టి పెట్టి రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. పరిష్కారం కాని వాటిపైన ఎందుకు పరిష్కారం కావడం లేదో భూ సమస్యకు సంబంధించినవి జెన్యూన్ కేసులను తహసిల్దార్లు స్వయాన క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ రెండు నెలలలో భూ సమస్యకు సంబంధించి గ్రీవెన్స్ మండలానికి సరాసరి 15 నుంచి 20 కంటే ఎక్కువగా ఉండవని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని జెసి తాసిల్దార్లను ఆదేశించారు. మీ సేవ సర్వీసులు 750 బియాండ్ ఎస్ఎల్ఎ పెండింగ్ ఉన్నాయని, వీటిని ఎందుకు పెండింగ్ పెట్టారని తహశీల్దార్లను ప్రశ్నించారు. ఇందులో విలేజ్ సర్వేలు ఎక్కువగా ఉన్నాయని ఇందులో ఆదోని కి సంబంధించి 337 పెండింగ్ ఉన్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదోని సబ్ కలెక్టర్‌కు సూచించారు. కౌతాళం మండలంలో కూడా ఎక్కువ పెండింగ్ ఉన్నాయని, అన్ని డివిజన్‌ల ఆర్‌డిఒలు ల్యాండ్ సర్వే ఎడివారితో కలిసి ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెసి నారపురెడ్డి మౌర్య

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫా

రూ.4.26 కోట్ల లబ్ధి...

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా ద్వారా జిల్లాలో 574 మంది లబ్ధిదారులకు రూ.4.26 కోట్ల లబ్ది చేకూరినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ. హఫీజ్ ఖాన్, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్, నగర మేయర్ బివై.రామయ్య ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నుండి మార్చి 2023 త్రైమాసికంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలో ఉన్న ఆడపిల్లలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా ద్వారా వారికి ఆర్థిక చేయూత అందించడం వల్ల ద్వారా అర్హులైన పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఈ పథకం అక్టోబర్ 1 నుంచి అమలు చేస్తామన్నారు. ఈ పథకం లబ్ది పొందాలంటే అమ్మాయి 18 యేళ్ల నిండడంతో పాటు అబ్బాయి 21సంవత్సరాలు ఉండాలన్నారు. ఈ పథకాల వల్ల వెనుకబడిన కర్నూలు జిల్లాలో బాల్య వివాహాలు తగ్గడంతో పాటు ఆడపిల్లల చదువును ప్రోత్సహించే అవకాశం ఉంటుందన్నారు. వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా ద్వారా ఎస్సీ, ఎస్టీలకు రూ.లక్ష , కులాంతర వివాహం చేసుకున్న ఎస్సీ, ఎస్టీలకు రూ.లక్ష 20 వేలు, బీసీల పెళ్లిళ్లకు రూ.50 వేలు, కులాంతర వివాహం చేసుకున్న బీసీలకు రూ.75 వేలు అందజేయను న్నార న్నారు. విభిన్న ప్రతిభా వంతులకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు/షాదీ తోఫా కింద రూ.1.50 లక్షలు, భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు రూ.40వేలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. పెళ్లి కర్నూలు జిల్లాలో జనవరి నుండి మార్చి 2023 త్రైమాసికంలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం ద్వారా జనవరి నుండి మార్చి, 2023 త్రైమాసికంలో నూతనంగా వివాహం చేసుకొని మొత్తం 574 మంది లబ్ధిదారులు (బీసిలు - 305 (ఒక్కటే కులం - 300, కులాంతర వివాహం -5) , విభిన్న ప్రతిభావంతులు - 6, మైనారిటీస్ - 99, ఎస్సీ - 152 (ఒక్కటే కులం -149, కులాంతర వివాహం -3), ఎస్టీ - 12 మంది లబ్ధి పొందారన్నారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, డిఆర్‌డిఎ పిడి వెంకటసుబ్బయ్య, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస కుమార్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ సాయినాథ్, కార్పొరేటర్ పద్మాలత, లబ్ధిదారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

ఇవిఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఇవిఎం గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన పరిశీలించారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇవిఎం గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన, డిఆర్ఒ నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని ఇవిఎం గోడౌన్లను , స్ట్రాంగ్ రూమును ప్రతి మూడు నెలలకు ఒకసారి పరిశీలిస్తామన్నారు. అందులో భాగంగా ఈ రోజు కూడారాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిఆర్ఒ నాగేశ్వరరావు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మురళి, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెప్మా ఆర్పీలకు అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలి

- సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని మెప్మా ఆర్‌పిలు రోజు ఆఫీసుకు వచ్చి సంతకం చేయాలన్న నిబంధనను వ్యతిరేకిస్తూ మెప్మా ఆర్‌పిలు కర్నూలు జిల్లామెప్మా కార్యాలయం ఎదుట శుక్రవారం సిఐటియు ధర్నా చేశారు. ఈధర్నాకు ఆర్‌పిలు సంఘం నగర అధ్యక్షులు రుద్రమ్మ అధ్యక్షత వహించారు. ధర్నాలో పాల్గొన్న ఆర్‌పిల సంఘం జిల్లా కార్యదర్శి ఉమాదేవి, నగర కార్యదర్శి షబానాలు మాట్లాడుతూ... మెప్మా ఆఫీసులో ఆర్‌పిలకు అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన పనిభారం అర్పిలపై పడుతుందని అన్నారు. ఆర్‌పిలపై పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఆర్‌పిలకు కనీసవేతనంఅమలు, ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు, హెచ్‌ఆర్ పాలసీ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐబి మురళి అటెండెన్స్ విధానం రద్దు చేస్తున్నామని హామీ ఇవ్వడంతో అర్పిలందరు మెప్మా పిడికి ఐబి మురళిలకు అభినందనలు తెలిపారు. టిఎల్ఎఫ్ ఆర్‌పి శివలీల, ఎస్ఎల్ఎఫ్ ఆర్‌పిలు, సుజాత, ఖాజాబీ వసుందర, నిర్మల, అరుణ, శివమ్మ, రేణుక, మనోరమ, నారాయణమ్మ, ప్రశాంతి, షాను తదితరుల పాల్గొన్నారు.

సిఐటియు మద్దతు: జిల్లా నగర నాయకులు టి.రాముడు, వి.వెంకటేశ్వర్లు, విజయ్, సిహెచ్. సాయిబాబా, మాట్లాడుతూ ఆర్‌పిలు చేసే న్యాయ మైన డిమాండ్ల కోసం చేసే అర్పిల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

కొండలనూ వదలని భూపాల్‌రెడ్డి : లోకేష్

- కల్లూరు మండలంలో యువగళం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/హాస్పిటల్

పాణ్యం ఎమ్మెల్యే కొండలనూ, భూములనూ వదలకుండా దోచేస్తున్నారని, ఆయన పేరు కరప్షన్ భూపాల్‌రెడ్డి అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం కల్లూరు మండలంలో సాగింది. పెద్దకొట్టాల నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఎ.మార్కాపురం, ఎ.గోకులపాడు, సల్కాపురం, నెరవాడ, పెద్దపాడు మీదుగా కర్నూలు శివారు రేడియో స్టేషన్ విడిది కేంద్రం వరకూ సాగింది. దారిపొడవునా యువకులు, మహిళలు ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి సమస్యలు వింటూ యువనేత ముందుకు సాగారు. ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. కురుబలు, రైతులు, నిరుద్యోగ యువకులు, రేషన్ డీలర్లు, ఆయా గ్రామాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నవించారు. సల్కాపురంలో జాడికంబళ్ల చేనేతలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. గతంలో తమకు వచ్చే పెన్షన్లుగా కుంటిసాకులు చూపి తీసేశారని పలువురు వృద్ధులు, వికలాంగులు యువనేత వద్ద మొరపెట్టుకున్నారు. పెరిగిన ధరలు భారంగా మారాయని మహిళలు చెప్పగా, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. పెద్దపాడు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ కర్నూలు జగన్నాథగట్టును ఒక కెజిఎఫ్(కర్నూలు గ్రావెల్ ఫీల్డ్)గా మార్చేశారని, పాణ్యం ఎమ్మెల్యే 1.71 లక్షల క్యూబిక్ మీటర్ల ఎర్రమట్టిని అక్రమంగా తవ్వేశారని తెలిపారు. చివరికి జర్నలిస్టుల స్థలాలను, వక్ఫ్ భూములను కూడా కొట్టేశారని, తన దగ్గర ఆధారాలు ఉన్నాయని, నిరూపిస్తే పాణ్యం ఎమ్మెల్యే రాజీనామా చేస్తారా? అంటూ సవాల్ విసిరారు. ఏ వెంచర్ వేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందేనన్నారు. క్రషర్ యజమానులను బెదిరించి కోట్లు వసూలు చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఓర్వకల్లులో మల్లికార్జున రిజర్వాయర్, వెలగమాను ఫీడర్ ఛానల్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి 24 గంటలూ తాగునీరు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు ఒక్క ఇటుకైనా వేశారా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తామని లోకేష్ పునరుద్ఘాటించారు. మాజీ మంత్రులు భూమా అఖిల ప్రియ, ఏరాసు ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పార్వతమ్మ, మాజీ ఎమ్మెల్యే బీసీ.జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం 14.7 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది.


బహిరంగ సభలో మాట్లాడుతున్న నారా లోకేష్

లోకేష్‌ను కలిసిన రేషన్ డీలర్లు

పెద్దపాడులో రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చట్టవ్యతిరేకంగా ఉన్న ఎండియు వ్యవస్థను రద్దుచేయాలని కోరారు. 2019లో గత ప్రభుత్వం డీలర్ల సంక్షేమానికి కల్పించిన పథకాలు అమలు చేయడం లేదని, జి.ఓ.నెం.5 ప్రకారం డీలర్లను కార్మికులుగా గుర్తించే అవకాశం ఉన్నా అమలుచేయడం లేదని తెలిపారు. డీలర్ షాపు నిర్వహణ ఖర్చులు పోను గ్రామీణ ప్రాంతాల్లో రూ.18,500, పట్టణ ప్రాంతాల్లో రూ.22,500 ఇచ్చి రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. జగన్ తుగ్లక్ చర్య కారణంగా పనులు మానుకొని మరీ రేషన్ వాహనం కోసం ఎదురుచూసే పరిస్థితులు కల్పించారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఎండియు వ్యవస్థను సమీక్షించి, ప్రజలు, డీలర్లకు సౌలభ్యంగా ఉండేలే సముచితమైన నిర్ణయం తీసుకుంటామని, రేషన్ షాపులను మల్టీసర్వీస్ కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

నేడు కర్నూలులోకి...

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది. మొత్తం మూడురోజులపాటు కర్నూలులో యువగళం కొనసాగనుంది. శనివారం కర్నూలు శివారు రేడియో స్టేషన్ వద్ద క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభమై బళ్లారి చౌరస్తా, కర్నూలు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, లేబర్ కాలనీ, అశోక్ నగర్, కార్ల్ మార్క్స్ నగర్, ప్రకాష్ నగర్ ఆర్చ్ మీదుగా ఎస్‌టిబిసి కళాశాల వరకూ సాగనుంది. ఎస్‌టిబిసి కళాశాలలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో శనివారం రాత్రి లోకేష్ బస చేయనున్నారు.

వినాయక ఘాట్ వంతెన పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



నగరంలోని వినాయక ఘాట్ జాతీయ రహదారి వంతెనను శుక్రవారం నగర మేయర్ బివై. రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ పరిశీలించారు. గాయత్రీ ఎస్టేట్ సర్కిల్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లే జాతీయ రహదారి మార్గంలో ఎడమ వైపు రోడ్డు తక్కువగా, కుడి వైపు ఎక్కువగా ఉండటం, ఎడమ వైపు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండాటాన్ని మేయర్, ఎమ్మెల్యే గుర్తించి, డివైడర్ విభాగిణిలను కాస్త కుడి వైపుకు జరపాలని నిర్ణయించారు. మరోవైపు రోడ్డు పక్కన తోపుడు బండ్లపై పండ్లు అమ్ముకునే వ్యాపారుల మధ్య స్థల సమస్యలు అధికం అవుతున్నందున ఈ విభాగిణిల జరుపుటతో సమస్య సద్దుమణిగుతుందని భావిస్తున్నారు. దీనిపై త్వరలో చర్యలు చేపడతామని మేయర్, ఎమ్మెల్యే అన్నారు. కార్పొరేటర్లు సిత్రా సత్యనారాయణమ్మ, క్రైప పద్మలత పాల్గొన్నారు.

మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నకు మద్దతుధర

ప్రజాశక్తి- సి బెళగల్

మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నకు మద్దతుధర రూ ః.1962 గా ప్రభుత్వం ప్రకటించిందని ఎఒ మల్లేష్ కుమార్ అన్నారు.శుక్రవారం పోలకల్ లో వ్యవసాయ సలహా మండలి సూచన మేరకు సమీక్షించారు. ముందుగా పెసరమిల్లి, నీటి జీలుగ వంటివి అందుబాటులోనున్నాయని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. మొక్కజొన్నకు మద్దతుధరపై అభిప్రాయాలను తెలపాలని రైతులను కోరారు.


ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి సి బెళగల్

జిల్లాలోని అన్నీ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ వంశీమోహన్ శుక్రవారం తెలిపారు.వచ్చే నెల 11న ప్రవేశపరీక్ష ఉంటుందని, ఈ నెల 9 నుండి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఎస్‌సి, ఎస్‌టిలకు రుసుం రూ .75, ఇతరులతే రూ.150 చెల్లించాలని ఆసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పత్తికొండ డిఎస్‌పి

ప్రజాశక్తి-పత్తికొండ



కర్నూలు పత్తికొండ డివిజన్ డిఎస్‌పిగా డిఎస్‌పిగా శ్రీనివాసులు శుక్రవారం పదవి బాధ్యతలను చేపట్టారు. పత్తికొండ డిఎస్‌పి కార్యాలయంలో ప్రస్తుత డిఎస్‌పి శ్రీనివాసులు, రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి అర్బన్ సిఐ మురళీమోహన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్‌పి ఎ. శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతపురం దిశా డిఎస్పీగా బదిలీపై వచ్చి పత్తికొండలో డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టారు.

ప్రపంచానికి దిక్సూచి దాస్‌క్యాపిటల్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రపంచానికే మార్గదర్శి కారల్‌మార్క్స్ రచించిన దాస్ క్యాపిటల్ గ్రంథమని సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ ,సిపిఎం సీనియర్ నాయకులు కె.రాజగోపాల్ అన్నారు. కారల్ మార్క్స్ 205 వ జయంతి వేడుకలు సూర్జిత్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజగోపాల్ ,రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఆర్థిక సంక్షోభాలను ఎలా నివారించవచ్చు అనే అంశాన్ని ఈ గ్రంథంలో కూలంకశంగా రచించారని వివరించారు. రాబోయే కాలంలో పెట్టుబడిదారీ వ్యవస్థ కుప్పకూలక తప్పదని కమ్యూనిస్టులకు మంచి భవిష్యత్తు వస్తుందని అన్నారు. సామ్యవాదం సోషలిజం స్థాపన ధ్యేయంగా కారల్ మార్క్స్ ఎంతో కష్టపడి తన భార్య పిల్లలను కాదని, దేశ దేశాలలో బహిష్కరించినా ఏమాత్రం కూడా జంకకుండా ,తన లక్ష్యాన్ని కొనసాగిస్తూ దాస్ క్యాపిటల్ గ్రంధాన్ని పూర్తి చేశారన్నారు. నేడు ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాలలో దాస్ క్యాపిటల్ ఒకటి అని వారు వివరించారు .అమెరికా, జపాన్ ,చైనా లాంటి పెద్ద పెద్ద దేశాలు ఈరోజు మార్క్స్ రచించిన గ్రంధాన్ని పఠిస్తూ ఆర్థిక సంక్షోభాన్ని ఎలా నివారించాలని, పరిశోధనలు చేస్తున్నారని వివరించారు. వారే కాకుండా బడా పెట్టుబడిదారులు మహా ఆర్థికవేత్తలు మేధావులు అయినటువంటి వారందరూ కారల్ మార్క్స్ రచించిన గ్రంధాన్ని పటిస్తున్నారని అన్నారు. కార్మికులు, కర్షకులు నాయకత్వంలో, ఎర్రజెండా రాజ్యం వస్తుందని దాస్ క్యాపిటల్ లో స్పష్టంగా రాశారని, దాని కోసం మనమందరం ఐక్యంగా ఉండి, పెట్టబడుదారి వ్యవస్థ కూల్చడం కోసం కార్మికులను, కర్షకులను, చైతన్యపరిచి, రాబోయే కాలంలో ఉద్యమాలను నడపాలన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్‌షరీఫ్, విజయ్ ,రామకష్ణ , నాయకులు, నాగసాములు, డి.పార్వతయ్య, రవి మద్దిలేటి , షేక్షా, నూర్‌బాషా, రామకృష్ణ పాల్గొన్నారు.


కారల్‌మార్క్స్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

ఆహార శుద్ధి పరిశ్రమలు అవసరం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్ : కర్నూలు నగరంలోని ఉద్యాన భవన్‌లో ఆహారశుద్ధి పరిశ్రమల ఎంతో అవసరమని, వాటి ఏర్పాటు పై పొదుపు మహిళలు , రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సెక్రటరీ, మార్కెటింగ్, సహకార శాఖల ప్రిన్సిపాల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఇఒ శ్రీధర్ రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యాడ్ ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, ఎపి మాస్ ఛైర్మెన్ సిఎస్.రెడ్డి, జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమాదేవి, జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ స్టేట్ లీడర్ సుభాష్, మార్కెటింగ్ శాఖ ఎడి నారాయణ మూర్తి, జిల్లా సహకార శాఖ అధికారి రామాంజనేయులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి, వేదికపై కలెక్టర్ జి.సృజన తదితరులు ం

జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

జిల్లా సరిహద్దులో ఉన్న క్షేత్రగుడి చెక్ పోస్టును కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్టులలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కర్ణాటక రాష్ట్రంలో మే 10 న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కర్నూలు జిల్లా సరిహద్దు ఆలూరు సర్కిల్ , హాలహర్వి పోలీసుస్టేషన్ పరిధిలోని క్షేత్రగుడి, చింతకుంట చెక్ పోస్టులను జిల్లా ఎస్‌పి జి. కృష్ణకాంత్ పరిశీలించారు. చెక్ పోస్టులలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్‌పి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. చెక్ పోస్టులలో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో డబ్బు , మద్యం , తదితర వస్తువులు అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్‌పి వినోద్ కుమార్ , సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.



టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : కృష్ణయాదవ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం



తెలుగుదేశం పార్టీతోనే జిల్లా, రాష్ట్ర అభివృద్ధి సాధ్య మవుతుందని టిడిపి కర్నూలు మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి జి.కృష్ణయాదవ్, అన్నారు. కర్నూలు జిల్లాలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర కొనసాగుతున్న నేపథ్యంలో ఆయనను ప్రజాశక్తి పలకరించింది. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందన్నారు. ఆయన మాటల్లో ....ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి వేసారారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయాన్ని వైసిపి చేసిందన్నారు. ప్రతిపక్ష నాయకుడు లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. ప్రజాప్రతినిధులే నేరుగా నిరసనలకు పూనుకోవడం ప్రభుత్వ ఆత్మహత్యా సదృశ్యమే అవుతుంది. ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పడుతున్నారు. కోడుమూరు నియోజక వర్గంలోకి చేరుకున్న లోకేష్ 4000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాగతం పలుకుతూ టిడిపి జిల్లా సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వంలో సుమారు 140 వాహనాల్లో వెళ్ళి పాదయాత్రకు మద్దతు తెలిపాం. రాష్ట్ర అభివృద్ధి పట్ల దూరదృష్టిని కలిగిఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. టిడిపి వేదికగా విష్ణువర్ధన్ రెడ్డి తనయుడు రాజవర్ధన్ రెడ్డి ఎంపిపిగా ఉన్న సమయంలో ఆయన సహకారంతో తాను ఎంపిటీసిగా పని చేసినప్పుడు 460 ఇళ్లు పేదలకు మంజూరు చేయించామని చెప్పారు. కేవలం పంచలింగాల గ్రామంలో మాత్రమే టిడిపి పాలనలో 250 మంది ట్రాక్టర్ యజమానులు, మరో 250 మంది డ్రైవర్లు, దానికి అనుబంధంగా వెయ్యిమందికి పైగా కూలీలు ఇసుక రవాణా, లోడింగ్ పై ఉపాధి లభించే దన్నారు. నేడు జగన్‌రెడ్డి తెచ్చిన నూతన ఇసుక పాలసీతో వారి బతుకులు ఛిద్రమయ్యాయని చెప్పారు. కోడుమూరు నియోజక వర్గంలో విష్ణువర్ధన్‌రెడ్డి ప్రభా వాన్ని పార్టీ వినియోగించుకుంటే రాబోయే అన్ని రకాల ఎన్నికల్లో విజ యం తథ్యమనే ప్రగాఢ విశ్వాసం ఉందన్నారు. రాబోయే కాలంమంతా టిడిపిదేనని చెప్పారు.

ఎస్‌సి వర్గీకరణ పై బిఎస్‌పి స్పష్టత ఇవ్వాలి : ఎంఎస్‌పి

ప్రజాశక్తి-మద్దికేర : బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఈ నెల 7న హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా ఎస్‌సి ఎబిసిడి రిజర్వేషన్ల వర్గీకరణపై తన స్పష్టమైన వైఖరిని తెలియపరచాలన్నారు. ఎం ఎస్ పి కర్నూలు జిల్లా కో కన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ ఎంఎస్‌పి జిల్లా నాయకులు పులికొండ మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ రవికుమార్ మాదిగ మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ల వర్గీకరణ విషయములో బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాయావతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసి ఎస్‌సి ఉమ్మడి రిజర్వేషన్ల ఫలాలు 59 ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారంగా పంపిణీ చేసే విధంగా లేఖలు రాయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. మందకృష్ణ నాయకత్వంలో గత 28 ఏళ్లుగా ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణపై సుదీర్ఘమైన పోరాటం చేస్తున్నామన్నారు. బిఎస్‌పి కూడా తమ స్పష్టమైన వైఖరిని తెలియ పరుస్తూ మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌పి తుగ్గలి మండల కన్వీనర్ మారెళ్ళ చిన్న అంజి మాదిగ పాల్గొన్నారు.

అక్రమ రవాణా జరగకుండా చూడాలి

- ఎస్పీ కృష్ణకాంత్ - చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ


పోలీసులతో మాట్లాడుతున్న ఎస్పీ

ప్రజాశక్తి - హాలహర్వి

అక్రమ మద్యం, ఇసుక రవాణా, గుట్కా వంటివి జరగకుండా చూడాలని ఎస్పీ కృష్ణకాంత్ చెక్ పోస్టు సిబ్బందికి సూచించారు. శుక్రవారం జిల్లా సరిహద్దులో ఉన్న క్షేత్ర గుడి, చింతకుంట చెక్ పోస్టులను ఎస్పీ కృష్ణకాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్ణాటకలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాహనాల్లో ఎక్కువగా డబ్బులు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. హాలహర్వి పోలీసు స్టేషన్‌కు వచ్చి రికార్డులు పరిశీలించారు. డీఎస్పీ వినోద్ కుమార్, తాలూకా ఇన్‌ఛార్జీ సిఐ ప్రతాప్ స్వామి పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాలుకు భూమి పూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని కొత్త రాంపురం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే కోటా కింద రూ.10 లక్షలు మంజూరు చేసిన నేపథ్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి పారతో భూమిని తవ్వి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైసిపి మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించండి

- తహశీల్దార్ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

భూ సమస్యలపై ఏ రైతు కూడా దరఖాస్తును తీసుకొచ్చినా పారదర్శకంగా పరిష్కారం చూపాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ రెవెన్యూ కార్యదర్శులకు, విలేజ్ సర్వేయర్లకు సూచించారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో జెసి నారపురెడ్డి మౌర్య నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. భూ సర్వేలు నిర్వహించినప్పుడు ఇరువురి రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించుకునేలా ఉండాలని తెలిపారు. రేషన్ వేసే సమయంలో సర్వర్ మిషన్లు పనిచేయడం లేదనే నెపంతో చాలా రోజులు రేషన్ పంపిణీ జరుగుతోందని అన్నారు. అలా జరగకుండా రెవెన్యూ కార్యదర్శులు చూసుకోవాలన్నారు. డిటి గుండాల నాయక్, సీనియర్ అసిస్టెంట్ మధు స్వామి, విఆర్ఓలు మల్లికార్జున, పెద్దన్న, ఈరన్న, రంగన్న, తిమ్మప్ప, చంద్ర నాయక్, కిష్టప్ప, సర్వేయర్లు గోవర్ధన, వినోద్ కుమార్, రోజా వాణి పాల్గొన్నారు.

డ్రాపౌట్ పిల్లల కోసమే సీజనల్ హాస్టళ్లు

- ఎంఇఒ సువర్ణల సునీయం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని డ్రాప్ అవుట్ పిల్లల కోసమే సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసినట్లు ఎంఇఒ సువర్ణల సునీయం తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శ్రీవిద్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇప్పటికే 50 మంది విద్యార్థులకు కల్లుకుంట గ్రామంలో సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేశామని తెలిపారు. అవసరమైతే బాలికల కోసం పెద్దకడబూరు కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో సీజనల్ హాస్టల్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే మొదటి విడత కింద 33 వేల పాఠ్య పుస్తకాలు వచ్చాయని వివరించారు. బడి పిల్లలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాణ్యమైన పత్తి విత్తనాలు వేసుకోవాలి

- ఎడిఎ విజయ మోహన్‌కుమార్


కిసాన్ మాల్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎడిఎ

ప్రజాశక్తి - దేవనకొండ

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న తరుణం లో రైతులు ప్రభుత్వ లైసెన్స్, నిబంధనలు కలిగి ఉన్న విత్తన దుకాణాల్లో నాణ్యమైన పత్తి విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేసుకోవాలని పత్తికొండ వ్యవసా సహాయ సంచాలకులు విజయ మోహన్ కుమార్ సూచించారు. శుక్రవారం దేవనకొండలో కిసాన్ మాల్, సాయి గణేష్ ట్రేడర్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విత్తన డీలర్లు లూజు పత్తి విత్తనాలు అమ్మరాదని, అలా విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు తీసుకున్న ప్రతి రైతుకూ బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. పత్తి విత్తన ప్యాకెట్, రసీదు పంట పూర్తిగా అయిపోయేంతవరకు ఉంచుకోవాలని తెలిపారు. ఎఒ సురేష్ బాబు, ఎఇఒలు యోగి, రంగన్న, జయరాం పాల్గొన్నారు.

వర్షపు నీటిలో ఇళ్లు..!

- చెరువును తలపిస్తున్న జగనన్న కాలనీ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని శివారులోని జగనన్న లేఅవుట్ ఇళ్లు వర్షం నీటితో మునిగాయి. ఆదోని పట్టణ శివారులో ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం మొదలు పెట్టింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ స్థలంలో నీరు చేరడంతో చెరువును తలపిస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు.

ఈ కాలనీలో పట్టణ వాసులకు సుమారు 10 వేల మందికి ఇళ్ల స్థలాలు కేటాయించామని అధికారులు చెబుతున్నారు. లబ్ధిదారులు నిర్మాణం కోసం ముందుకు రాకపోవడంతో మొదటి విడతగా సుమారు 5 వేల ఇళ్లను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ చేత నిర్మాణం మొదలు పెట్టినట్లు సమాచారం. లేఅవుట్ కాలనీలో వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు మార్గం ఏర్పాటు చేయకుండా అంతర్గత రోడ్లు ఎత్తు పెంచి వేయడం వల్ల స్థలాల్లోనే నీళ్లు నిలుస్తున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఇళ్ల పునాదుల చుట్టూ నీరు చేరిందని, అసలే నల్లరేగడి కావడం వల్ల ఆ ప్రాంతమంతా బురద మయమవుతోందని పేర్కొంటున్నారు. అడుగు తీసి వేయలేని పరిస్థితి ఉందన్నారు. కొన్ని ఇళ్ల బేస్‌మెంట్లలోనూ నీరు నిల్వ ఉందని, పనులకు బ్రేక్ పడినట్లు అయిందని లబ్ధిదారులు చెబుతున్నారు. ఏడాదిగా వర్షం కురిసిన ప్రతిసారీ ఇదే పరిస్థితి ఉందని, అధికారులు పరిశీలనకు వచ్చిన ప్రతిసారీ సమస్యను చెబుతున్నా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షపు నీరు ఎక్కువ రోజులు నిలిచి ఉండడం వల్ల ఇళ్ల పునాదులు దెబ్బ తింటున్నాయని, అనతి కాలంలోనే కూలిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


బేస్‌మట్టంలో చేరిన నీరు

వర్షం తాకిడి, నీటి నిల్వ వల్ల బేస్‌మెంట్ స్థాయి వరకు కట్టిన గోడలు చెదిరిపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేసిన సామగ్రి కూడా నీటిలో తేలాడుతోందని వాపోతున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఇనుప కడ్డీలు వర్షపు నీటిలో ఎక్కువ రోజులు తడవడం వల్ల తుప్పు పడుతోందన్నారు. ఇళ్ల నిర్మాణ నాణ్యతే ప్రశ్నార్థకమైందని, అధికారులు శ్రద్ధ చూపాలని కోరుతున్నారు. ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనకు సిద్ధమవుతామని లబ్ధిదారులు హెచ్చరిస్తున్నారు.


నీటి మధ్యలో నిల్వ చేసిన ఇనుప సామగ్రి


కైఫ్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం

ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన షేక్ కైఫ్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఇంటర్ ఫలితాల్లో షేక్ ఎమ్‌డి.కైఫ్ 461/470 మార్కులతో ప్రతిభ కనబరిచారు. పట్టణంలోని మునెప్ప నగర్ కాలనీకి చెందిన ఎస్.మహబూబ్ బాషా, షహనాజ్ బేగం దంపతుల కుమారుడు షేక్ ఎమ్‌డి.కైఫ్ ఎమ్మిగనూరులోని నారాయణ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. పదో తరగతిలో టాపర్‌గా నిలిచిన కైఫ్ ఇంటర్‌లో కూడా 461 మార్కులతో ప్రతిభ కనబరిచారు. శుక్రవారం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం శాలువా కప్పి కైఫ్‌ను సన్మానించి అభినందించారు. తల్లిదండ్రులు ఎస్.మహబూబ్ బాషా, షహనాజ్ బేగంను అభినందించారు. మరెన్నో విజయాలను సాధించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబీకులు పిన్ని, బాబాయ్, షెహనాజ్, రషీద్, అవ్వ, తాత, షేక్, బడేబీ, మాబు సాబ్, పెద్దమ్మ, పెదనాన్న, సాగర బేగం, అహ్మద్ బాష, అక్క, చెల్లి, సమరిన్, ముస్విరా, అన్నయ్యలు అబ్బాస్, హనుమాలిక్ అభినందించారు.

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీని అరెస్టు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆదోని

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీని అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని దేశ రాజధానిలో ఆందోళన చేస్తున్న రెజ్లర్లపై మోడీ ప్రభుత్వం తీరు దారుణమని విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేసిన మహిళా రెజ్లర్లకు అండగా నిలవాల్సిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతుంటే వారి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. ఐదు రోజులుగా రాత్రి, పగలు, ఎండ, వాన అనే తేడా లేకుండా రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తుంటే దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజా సంఘాలు, మహిళ, రైతు సంఘాలు, జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ మాలిక్ లాంటి మేధావులు మద్దతుగా నిలుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మన్న, గణేష్, రాజు, మహేష్, శాంతి, నాగరాజు, రామస్వామి పాల్గొన్నారు.

'పరిశుభ్రతతోనే ఆరోగ్యం'

ప్రజాశక్తి - దేవనకొండ

ఇంటి పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. శుక్రవారం గ్రామ సచివాలయం-2 పరిధిలోని మాల, బీసీ కాలనీల్లో పర్యటించి డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగునీటి కాలువల అపరిశుభ్రత ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇంటి పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉంచరాదని ఆయా కాలనీవాసులకు సూచించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

'ఉచిత కబడ్డీ శిక్షణను సద్వినియోగం చేసుకోండి'

ప్రజాశక్తి - ఆదోని

డిఎస్ఎ ఆదేశాల మేరకు ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ ఎస్‌పిఈ ట్రెజరర్ శివ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.అమర్ ప్రకాష్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమనే విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించాలని తెలిపారు. వేసవి సెలవుల్లో పిల్లలు పక్కదారి పట్టకుండా వేసవి శిక్షణలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గోవిందరాజులు, రామాంజినేయులు, గోవిందు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శివకుమార్

నేటి నుంచి బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం




ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణ శివారులో బైపాస్ రోడ్డు ముఖద్వారం బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వీరశైవ సమాజ సేవా సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం విగ్రహం ప్రతిష్టాపన స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సంఘం అధ్యక్షుల శివ రుద్రప్ప మాట్లాడారు. 12వ శతాబ్దంలో మానవులంతా ఒక్కటేనని, అన్ని కులాలు సమాం తరంగా చూడాలని బసవేశ్వర బోధన చేశారని తెలిపారు. సంఘసంస్కర్తగా బోధనలను విస్తరింప చేశారన్నారు. అప్పట్లోనే మఠం ఏర్పాటు చేసి స్త్రీ, పురుషులు సమానంగా ఉండాలని, సమస్యలను పరిష్కరించుకునే వారని తెలిపారు. ఆయన సేవను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వీరశైవ సంఘం ఆధ్వర్యంలో కాంస్య విగ్రహం ఏర్పాటుకు పూనుకున్నామన్నారు. పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ, కల్లు మఠం నుంచి వీరసేవ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఊరేగింపు ఉంటుందన్నారు. ఎమ్మిగనూరు సర్కిల్, ఆర్ట్స్ కళాశాల రోడ్డు మీదుగా విగ్రహ ప్రతిష్టాపన జరిగే స్థలం వరకు ప్రదర్శన కొనసాగుతుందన్నారు. 7న కాశీ పీఠాధిపతి చేత బసవేశ్వర కాంస్య విగ్రహం ప్రతిష్టాపన ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వీరశైవ సంఘం నాయకులు, భక్తులు భారీగా తరలి రావాలని కోరారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

మంత్రాలయం : మంత్రాలయంలో జరిగిన వివిధ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం భూరమణ కల్యాణ మండపంలో మండలంలోని చెట్నిహళ్లి గ్రామానికి చెందిన రెడ్డి రామన్నగౌడ్ కుమార్తె మేఘన, మల్లికార్జునల రిసెప్షన్‌కు ఆయన హాజరయ్యారు. స్థానిక దుర్గారమణ కల్యాణ మండపంలో బారికి సుంకప్ప కుమారుడు బి.శ్రీనివాసులు, ఉమల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి కొడుకు తండ్రి సుంకప్ప ఎమ్మెల్యేకు శాలువా, పూలమాల వేసి సన్మానించారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, నాయకులు జనార్ధన్ రెడ్డి, వికెసి రఘు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ఆదోని : రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదోనిలో చోటు చేసుకుంది. శుక్రవారం బంధువులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని కార్వాన్ పేట, కరీం దివాస్ దర్గా దగ్గర నివాసముంటున్న కంది రాము వ్యాపార దుకాణం ఏర్పాటు పట్ల సమస్యలు తలెత్తడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ రామస్వామి తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - నందవరం

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గురజాల గ్రామంలో పర్యటించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులతో ముచ్చటించారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను వైసిపి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. పంటలకు బీమా కల్పించి రైతులను ఆర్థికంగా ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.


నష్టపోయిన పంటను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఎమ్మిగనూరు : మృతుని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. శుక్రవారం ఆయన మండలంలోని సోగనూరు గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన దళిత నేత నత్తానియెల్ ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. నత్తానియెల్ స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. వారికి టిడిపి తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. టిడిపి మండల నాయకులు పాల్గొన్నారు.


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT : ADONI

M.V.O.P. No.2/2019

G. Illyam Harijana Aleem ... Petitioner

V/s.

Shaik Basheer & 2 others ... Respondents

NOTICE TO THE RESPONDENTS

To
R.1
Shaik Basheer S/o S. Abdul Rawoof, Driver of Auto, R/o H.No.18/271-1, Sulthanpeta, Yemmiganur town, Kurnool Dist.

Whereas the above named petitioner have instituted the petition under Section 166 (1)(a) of Motor Vehicles Act for claiming compensation against you for the injuries sustained by him in the accident. You are hereby summoned to appear before this court in person or through and advocate on **17-05-2023 at 10.30 AM** to answer the said claim and you are hereby directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defence.

Take notice that in default of your appearance on the day before mentioned the petition will be heard and determined in your absence.

(By court order)

S. JAYARAJ
Advocate,
Yemmiganur

కులం పేరుతో దూషించిన వారిని అరెస్టు చేయాలి

- కెవిపిఎస్ నాయకులు జయరాజు, అనిల్

ప్రజాశక్తి - మంత్రాలయం

కౌతాళం మండలం కరణి గ్రామంలో దళిత మారెప్పను అసభ్యకరంగా కులం పేరుతో దూషించిన బోయ శ్రీరాములు, అతని తల్లి అయ్యమ్మను అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.జయరాజు, మండల కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని కరణి గ్రామంలో పొదుపు డబ్బు విషయంలో దళితుడైన మారెప్పను 'మాదిగ నా కొడుకా' అని దూషించారని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రతి మండలంలోనూ దళితులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, అంటరానితనం, కుల వివక్ష ఉన్నప్పటికీ అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు డబ్బులు కట్టినా, కట్టలేదని అసభ్యంగా మాట్లాడుతూ అవమానపరిచారని తెలిపారు. ఫిర్యాదు చేసినా ఎస్ఐ ఇప్పటివరకు కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మారెప్పను దూషించిన వారిని అరెస్టు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటానికి సన్నద్ధమవుతామని హెచ్చరించారు. **నందవరం**లో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.రాజు, కాటికాపర్ల సంఘం మండల కార్యదర్శి పూజారి నాగప్ప మాట్లాడారు. ఘటనకు సంబంధించి వీడియో ఆధారాలున్నా కేసు నమోదు చేయకుండా, పోలీసులు కూడా రాజీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.


నందవరంలో మాట్లాడుతున్న నాయకులు

ఇంటర్ ఫలితాల్లో 'దీక్ష' జయభేరి

- టౌన్ టాపర్లుగా దీక్ష విద్యార్థులు
- కార్పొరేట్ కళాశాలను మించి మార్కులు సాధించిన వైనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

2022-23 విద్య సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ బోర్డ్ ఫలితాల్లో దీక్ష కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. ఎమ్మిగనూరు టౌన్ టాపర్లుగా ప్రతిభ చాటారు. శుక్రవారం ఓ ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో పి.సింధుజ 985 మార్కులు, పి.షణ్ముఖ ప్రియ సిఇసిలో 949 మార్కులతో ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం సిఇసిలో కె.జునేర 453 మార్కులు, యుఎస్.సల్మా బైపిసిలో 431 మార్కులతో టౌన్ టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో ఆర్.జాహ్నవి 977 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో ఎస్‌డి.అక్షిత 458 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరం మార్కుల్లో 950కుపైగా 13 మంది, 900కుపైగా 39 మంది, 800కు పైగా 84 మంది, 700కు పైగా 136 మంది, 600కు పైగా 192 మంది, 500కుపైగా 277 మంది మార్కుల సాధించారు. ప్రథమ సంవత్సరంలో 450కుపైగా 5గురు, 400కుపైగా 37 మంది, 300కుపైగా 139 మంది, 200కుపైగా 247 మంది సాధించారు. కళాశాల సిఇఒ బి.సుజనా రెడ్డి మాట్లాడుతూ... నాణ్యమైన విద్యనందించడంలో దీక్ష కళాశాల ముందుంటుందని తెలిపారు. ఎమ్మిగనూరులో గల కార్పొరేట్ కళాశాలల కన్నా మంచి మార్కులు సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. కళాశాల సిఇఒ బి.తిరుమల రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే అతి తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయిని మించి నాణ్యమైన విద్యనందిస్తున్నట్లు తెలిపారు. యాజమాన్యం, అధ్యాపక బృందం మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో కలిసి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న తల్లిదండ్రులు


మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

బీమా పథకాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలోని కల్లుకుంట గ్రామ సచివాలయంలో శుక్రవారం పొదుపు మహిళలకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ హనుమంతప్ప, కొత్త మేనేజర్ రంగప్ప బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన సంవత్సరానికి రూ.436తో ప్రారంభిస్తే రూ.2 లక్షల వరకు జీవిత బీమా సౌకర్యం ఉందని చెప్పారు. ఈ బీమాకు 18 నుంచి 50 ఏళ్లలోపు వారు అర్హులని తెలిపారు. ప్రతేడాది డెబిట్ ద్వారా ప్రీమియం మొత్తం బ్యాంకు ఖాతా నుంచి చెల్లించవచ్చని చెప్పారు. బీమా సంవత్సర కాల పరిమితి జూన్ 1 నుంచి మే 31 వరకు అని వివరించారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కేవలం రూ.20తో ప్రారంభమవుతుందని తెలిపారు. సంవత్సరానికి రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉందని వివరించారు. 18 ఏళ్ల నుంచి 70 ఏళ్లలోపు వారు అర్హులని చెప్పారు. ప్రమాదవశాత్తు సంభవించిన అంగవైకల్యానికి కూడా బీమా వర్తిస్తుందని తెలిపారు. ప్రతేడాది డెబిట్ కార్డు ద్వారా ప్రీమియం మొత్తం బ్యాంకు ఖాతా నుంచి చెల్లించవచ్చని చెప్పారు. ఈ బీమా సంవత్సరం కాల పరిమితి జూన్ 1 నుంచి మే 31 వరకు అని తెలిపారు. అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరూ బీమా పాలసీలు తప్పకుండా చేయించుకోవాలని కోరారు. సిసి శాంతి, సర్పంచి ఇస్మాయిల్, బ్యాంక్ బిసి మల్లేష్, గౌసియా, కుమార్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మృతుని కుటుంబానికి మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ కాలనీలో నివాసముంటున్న తాపీ మేస్త్రి ఖాసిం కుమారుడు మున్నా (17) గురువారం సాయంత్రం ఉన్నట్టు ఉండి కుప్పకూలి మృతి చెందారు. శుక్రవారం టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ రంగస్వామి గౌడ్ మున్నా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ కుటుంబానికి అండగా ఉన్న ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రుల శోకం అంతా ఇంతా కాదని తెలిపారు. వారికి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీఇచ్చారు. మట్టి ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.

ఆర్డిప్ సేవలు అమోఘం

- బళ్లారి ఏరియా ఛైర్మన్ సామ్యేల్

ప్రజాశక్తి - కౌతాళం

విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థ సేవలు అమోఘమని క్రీస్తు వ్యాప్తి బళ్లారి ఏరియా ఛైర్మన్ సామ్యేల్ తెలిపారు. శుక్రవారం ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కట్ట స్వామి దాస్ ఆధ్వర్యంలో గ్రీన్ బోర్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రారంభ విద్య ప్రతి గ్రామంలో ప్రతి విద్యార్థికి అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులు ట్యూషన్ల ద్వారా విద్యారంగంలో రాణించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోఆర్డినేటర్ గౌస్ బాషా, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.


బోర్డులను అందజేస్తున్న సభ్యులు

ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ సీతారామయ్య

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎమ్మిగనూరు సబ్ డివిజన్ తొలి డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సీతారామయ్య శుక్రవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలని, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కర్ణాటక మద్యం రవాణాపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఉన్నారు. **ఎమ్మిగనూరు** సబ్ డివిజన్‌కు మొదటి డీఎస్పీ బి.సీతారామయ్య బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతమూ కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎంతటి వారినైనా ఉపేక్షించ వద్దని తెలిపారు. పట్టణ సిఐ మధుసూదన్, వైసిపి పట్టణ కోశాధికారి తారా రాజశేఖర్, అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్ పాల్గొన్నారు.

నాగలాపురంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం


మందులు అందజేస్తున్న డాక్టర్ అశోక్ కుమార్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

మండలంలోని ఎస్.నాగలాపురం గ్రామంలో డబ్ల్యుడిసి పిఎంకెఎస్‌వై 2.0 వాటర్ షెడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పశుసంవర్థక శాఖ తరపున ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ కుమార్, వాటర్ షెడ్ టిపిఒ గోవిందప్ప మాట్లాడుతూ... డబ్ల్యుడిసి పిఎంకెఎస్‌వై 2.0 పథకం కింద ఉన్న గ్రామాల్లో పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. పశువులకు కావాల్సిన మందులను రూ.20 వరకు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఎస్.నాగలాపురం ఉప సర్పంచి నాగేంద్ర నాయుడు, వాటర్ షెడ్ సిబ్బంది, యానిమల్ హస్బెండ్రి అసిస్టెంట్లు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

BEFORE THE SOLE ARBITRATOR (ARBITRAL TRUBUNAL)

Present **M. Satyanarayana Swamy**, B.A., B.L.,
Sole Arbitrator
Spl Judicial Magistrate (Retd),
H.No. 5/178, Gowrav Residency
Alamur Road, Rudrampet, Anantapur -515004.

Arbitrator Application No.:01/2023

Between :-
Sree Bhavani Finance
Rep By its Proprietor :
A.Venkateswara Reddy .... Claimant

V/s.

Y. Shivaprasad & Others .... Respondent

NOTICE TO RESPONDENT No. 1 & 2

To,
1) Y. Shivaprasad, S/o. Y. Rachappa
D.No. 1/961-22B, Raghavendra Nagar,
Adoni town Kurnool (Dist)
(Borrower and legal heir of late Rachappa)

Y. Rachappa S/o. Basappa died by Lr's

2) Y. Sangamma W/o. Y. Rachappa,
D.No.1/661-22B, Raghavendra Nagar,
Adoni Town Kurnool (Dist)
(Wife of Late Y. Rachappa)

Anantapuramu Arbitral Trubinal Court కోర్టు నందు పై ప్రతివాది / Respondent No. 1&2 యొక్క హాజరు నిమిత్తము Date 17-06-2023 ఉదయం 10:30 గంటలకు వాయిదా వేయడమైనది సదరు ప్రతివాది 1&2 ఆ దినమున ఆ సమయములో స్వయంగా గాని న్యాయవాది ద్వారా కాని హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలియజేసుకోవచ్చు లేనియెడల మీ పరోక్షమున విషయం తీర్మానించబడును.

ఇట్లు

SRI K. HUSSAIN NIZAMI,
Advocate, Anantapuramu.





బేతంచెర్ల : ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నాయకులు

419 మందికి కళ్యాణమస్తు, షాదీ తోఫా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద రెండవ విడతలో అర్హులైన 419 మంది లబ్ధిదారులకు రూ.3,21,85,000 జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా కింద జనవరి, మార్చి - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 12,132 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.83,49,30,000 ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేసారు. నంద్యాల కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్, మార్క్ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, సంక్షేమ శాఖ డిడి చింతామణి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా వివాహం చేసుకున్న పేద జంటల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల కింద నంద్యాల జిల్లాలో రెండవ విడతలో అర్హులైన 419 మంది లబ్ధిదారులకు రూ.3,21,85,000 జమ చేసిందన్నారు. గత ఫిబ్రవరి మొదటి విడతలో 273 మంది లబ్ధిదారులకు రూ.2,34,20,000 జమ చేశామన్నారు. జనవరి-మార్చి త్రైమాసికంలో పెళ్లి చేసుకున్న ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 51 మంది లబ్ధిదారులకు, బనగానపల్లిలో 57 మందికి, నందికొట్కూర్‌లో 85 మందికి, డోన్ లో 87 మందికి, నంద్యాలలో 53 మందికి, పాణ్యంలో 25 మందికి, శ్రీశైలంలో 61 మంది వెరసి మొత్తం 419 మంది లబ్ధిదారులకు 3,21,85,000 రూపాయలు పెళ్లికూతుర్ల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, మార్క్ఫెడ్ చైర్మన్ తదితరుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అందజేశారు.



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి : వ్యకాసం

ప్రజాశక్తి - బేతంచెర్ల

ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ యధావిధిగా కొనసాగించి, కూలీలతో రెండు పూటలా పనిచేయించే విధానం వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అర్.ఈశ్వరయ్య, సంఘం మండల ప్రధాన కార్యదర్శి వీరాయిపల్లె అర్జున్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శుక్రవారం నాడు బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలోని శ్రీ ముచ్చట్ల మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో ఒక వర్క్ ఐడీలో ట్రాగర్ ట్రెన్స్ కాలువ పనులు,మరో వర్క్ ఐడీలో చెక్ డ్యాం పూడికతీత కాలువ పనులు చేస్తున్న ఆర్ఎస్. రంగాపురం గ్రామ ఉపాధి హామీ కూలీల దగ్గరకు నాయకులు ఈశ్వరయ్య, అర్జున్ ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి హామీ కూలీల స్థితిగతులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్.ఈశ్వరయ్య, సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఈరాయిపల్లె అర్జున్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి పొమ్మన లేక పొగ పెట్టినట్లుగా కేంద్ర పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో నిధులు తగ్గించిందన్నారుర. క్యూబిక్ మీటరు రేటు గతంలోని క్యూబిక్ మీటర్ రేటు కంటే కూలి అదనంగా రూ.15 పెంచామని, ఎన్.ఐ.సి అనే కొత్త సాఫ్ట్ వేర్‌ను తీసుకొచ్చి ఉపాధి హామీ కూలీలకు రావలసిన సమ్మర్ అలవెన్స్,గుణపం సాన పట్టడానికి,ఐదు కిలోమీటర్ల దాటిపోయి కూలీలు పనిచేస్తే ప్రయాణం ఖర్చులు, మంచి నీళ్లకు,తట్ట తీసుకపోయినందుకు కూలి, వీటన్నిం టిని తీసివేయడం దుర్మార్గమన్నారు. ఉపాధి హామీ కూలీలతో రెండు పూటలా పనిచేయిస్తూ పిత్తందా రుల్లాగా కూలీల శ్రమను దోచుకుంటున్నారన్నారు. 2024లో ఉపాధి హామీ కూలీలు బిజెపి ప్రభుత్వా నికి తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరి ంచారు. ఆర్ఎస్. రంగాపురం గ్రామంలోని యస్. మురళి, పి.వీరమ్మ, జె.లలితమ్మ,శివ ఎ.పాపయ్య, యస్.షబానా, పుష్పావతి, యస్ .హసీనా, కుమారి,మహాలక్ష్మి, వై.రమాదేవి,డి.లక్ష్మీదేవిలతో పాటు ఉపాధి హామీ మేటీ లు, కూలీలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వెంటనే రద్దు చేయాలని కోరుతూ బండి ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట వ్యవసా య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహి ంచారు. సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి డేవిడ్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగు ణంగా ఉపాధి కూలీలకు రోజు రూ. 600 వేతనం ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలన్నారు. పనిచేసే చోట టెంటు, తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేసి, వేసవికాలంలో రవాణా అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

కొండలనూ వదలని భూపాల్‌రెడ్డి : లోకేష్

కల్లూరు మండలంలో యువగళం - పెద్దపాడు బహిరంగసభ-

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/హాస్పిటల్

పాణ్యం ఎమ్మెల్యే కొండలనూ, భూములనూ వదలకుండా దోచేస్తున్నారని, ఆయన పేరు కరప్షన్ భూపాల్‌రెడ్డి అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం కల్లూరు మండలంలో సాగింది. పెద్దకొట్టాల నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఎ.మార్కాపురం, ఎ.గోకులపాడు, సల్కాపురం, నెరవాడ, పెద్దపాడు మీదుగా కర్నూలు శివారు రేడియో స్టేషన్ విడిది కేంద్రం వరకూ సాగింది. దారిపొడవునా యువకులు, మహిళలు ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొన్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి సమస్యలు వింటూ యువనేత ముందుకు సాగారు. ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుందని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. కురుబలు, రైతులు, నిరుద్యోగ యువకులు, రేషన్ డీలర్లు, ఆయా గ్రామాల ప్రజలు యువనేతను కలిసి తమ సమస్యలను విన్నివించారు. సల్కాపురంలో జాడికంబళ్ల చేనేతలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. గతంలో తమకు వచ్చే పెన్షన్లుగా కుంటిసాకులు చూపి తీసేశారని పలువురు వృద్ధులు, వికలాంగులు యువనేత వద్ద మొరపెట్టు కున్నారు. పెరిగిన ధరలు భారంగా మారాయని మహిళలు చెప్పగా, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి నిత్యావసర వస్తువుల ధరలు అందు బాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

పెద్దపాడు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో లోకేష్ మాట్లాడుతూ కర్నూలు జగన్నాథగట్టును ఒక కెజిఎఫ్(కర్నూలు గ్రావెల్ ఫీల్డ్)గా మార్చేశారని, పాణ్యం ఎమ్మెల్యే 1.71 లక్షల క్యూబిక్ మీటర్ల ఎర్రమట్టిని అక్రమంగా తవ్వేశారని తెలిపారు. చివరికి జర్నలిస్టుల స్థలాలను, వక్ఫ్ భూములను కూడా కొట్టేశారని, తన దగ్గర ఆధారాలు ఉన్నాయని, నిరూపిస్తే ఎమ్మెల్యే రాజీనామా చేస్తారా? అంటూ సవాల్ విసిరారు. ఏ వెంచర్ వేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందేన న్నారు. క్రషర్ యజమానులను బెదిరించి కోట్లు వసూలు చేశారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఓర్వకల్లులో మల్లికార్జున రిజర్వాయర్, వెలగమాను ఫీడర్ ఛానల్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి 24 గంటలూ తాగునీరు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు ఒక్క ఇటుకైనా వేశారా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తామని లోకేష్ పునరుద్ఘాటించారు. మాజీ మంత్రులు భూమా అఖిల ప్రియ, ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిటి.నాయుడు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పార్వతమ్మ, మాజీ ఎమ్మెల్యే బీసీ.జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం 14.7 కిలోమీటర్ల మేర పాదయాత్ర సాగింది.



సభలో మాట్లాడుతున్న నారా లోకేష్, చిత్రంలో గౌరు దంపతులు

లోకేష్‌ను కలిసిన రేషన్ డీలర్లు

పెద్దపాడులో రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. చట్టవ్యతిరేకంగా ఉన్న ఎండియు వ్యవస్థను రద్దుచేయాలని కోరారు. 2019లో గత ప్రభుత్వం డీలర్ల సంక్షేమానికి కల్పించిన పథకాలు అమలు చేయడం లేదని, జి.ఓ.నెం.5 ప్రకారం డీలర్లను కార్మికులుగా గుర్తించే అవకాశం ఉన్నా అమలుచేయడం లేదని తెలిపారు. డీలర్ షాపు నిర్వహణ ఖర్చులు పోను గ్రామీణ ప్రాంతాల్లో రూ.18,500, పట్టణ ప్రాంతాల్లో రూ.22,500 ఇచ్చి రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. జగన్ తుగ్ల చర్య కారణంగా పనులు మానుకొని మరీ రేషన్ వాహనం కోసం ఎదురచూసే పరిస్థితులు కల్పించారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఎండియు వ్యవస్థను సమీక్షించి, ప్రజలు, డీలర్లకు సౌలభ్యంగా ఉండేలే సముచితమైన నిర్ణయం తీసుకుంటామని, రేషన్ షాపులను మల్టీసర్వీస్ కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

నేడు కర్నూలులోకి...

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది. మొత్తం మూడురోజులపాటు కర్నూలులో యువగళం కొనసాగనుంది. శనివారం కర్నూలు శివారు రేడియో స్టేషన్ వద్ద క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభమై బళ్లారి చౌరస్తా, కర్నూలు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, లేబర్ కాలనీ, అశోక్ నగర్, కార్ల్ మార్క్స్ నగర్, ప్రకాష్ నగర్ ఆర్చ్ మీదుగా ఎస్‌టిబిసి కళాశాల వరకూ సాగనుంది. ఎస్‌టిబిసి కళాశాలలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రంలో శనివారం రాత్రి లోకేష్ బస చేయనున్నారు.



యువకుతో నారా లోకేష్..

మైనింగ్ మాఫియాపై ఉక్కు పాదం

- జిల్లా కలెక్టర్

డాక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో మైనింగ్ మాఫియాను నియంత్రించేం దుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ పోలీస్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డితో కలిసి మైనింగ్ మండలాల రెవెన్యూ, పోలీస్ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ నిశాంతి. టి, ఇన్చార్జి డిఆర్ఓ కామేశ్వరరావు, మైనింగ్ ఏడి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలో అక్రమ మైనింగ్ దారులను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్రమ మైనింగ్ పై ప్రతిరోజు వార్తా పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్న నేపథ్యంలో అనుమతులు తీసుకున్న లీజుదారులను మినహాయించి అక్రమ మైనింగ్ దారులపై ఉక్కు పాదం మోపాలన్నారు. ఇందుకోసం డివిజన్, మండల స్థాయిలో పోలీసు,రెవిన్యూ అధికారులతో కమిటీ బృందాలు ఏర్పాటు చేసి అక్రమ మైనింగ్ స్పాట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆర్డీఓ, ఎస్డిపిఓ లను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది విఆర్ఓ, పంచాయతీ సెక్రటరీ, మహిళా పోలీసు తదితరులు తమ పరిధిలోని అక్రమ మైనింగ్‌పై సమా చారాన్ని సేకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లీజుదారుల జాబితా డివిజనల్, మండల స్థాయి అధికారులకు పంపిస్తామని లీజు విస్తరణను అధిగమించి అదనపు ఏరియాను ఆక్రమి ంచకుండా సంబంధిత పాయింట్లలో సర్వేయర్లతో హద్దులు ఏర్పాటు చేయాలని మైనింగ్ ఎడిని ఆదేశం చారు. అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ దారులను నియంత్రించి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిం చేందుకు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంపై కూడ రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుండి నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎస్పి కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ మైనింగ్, అక్రమ బియ్యం సరఫరా నిరోధానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ అధికారులను సూచించారు. ఏయే ప్రాంతాల్లో అక్రమంగా తరలిస్తున్నారో.. ఆయా ప్రాంతాలను ఐడెంటిఫై చేసి ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆదేశించారు.



వీసీలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, చిత్రంలో ఎస్‌పి, తదితరులు



వడదెబ్బకు ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - నందికొట్కూరు

మండలంలోని అల్లూరు గ్రామంలో శుక్రవారం ఉపాధి పనికి వెళ్లిన ఉపాధి కూలీ కాటేపోగు శ్యామలమ్మ పనిచేస్తూ వడదెబ్బకు గురైంది. ఈమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినదని ఉపాధి కూలీలు తెలిపారు. ఉపాధి కూలీలు పని చేసే చోటు కనీస సౌకర్యాలు లేకపోవడం వలనే ఉపాధి కూలీలు మృతువాత పడుతున్నారని ఉపాధి కూలీల సంఘం నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే బాధితురాలు కుటుంబానికి తగిన నష్టపరి హారం చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు రవీంద్ర నాయుడు, పాపన్న,శేఖర్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

13న మెగా లోక్ ఆదాలత్

ప్రజాశక్తి - నంద్యాల లీగల్

నంద్యాల న్యాయస్థానంలో ఈనెల 13 తేదీన జరుగు మెగా లోక్ ఆదాలత్‌ను దిగ్విజయం చేయాలని నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి. వాసు తెలిపారు. ఈ మెగా లోక్ ఆదాలత్‌లో రాజీ కావడానికి వెసులు బాటు వున్న కక్షిదారులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎంఆర్. విజయశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రఘుఉపకాస్, జాయింట్ సెక్రెటరీ యాగంటి పల్లె మదిలేటి యాదవ్, ట్రెజరర్ సయ్యద్ నూర్ ఆలం ఖాద్రి,బి. ప్రసాద రెడ్డి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి, నందం బాబురావు సంయుక్త కార్యదర్శి లైబ్రరీ,రాజేశ్వరి మహిళా కార్యదర్శి , బార్ అసోసియేషన్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధి సమస్యలపై 15న ధర్నా : వ్యకాసం

ప్రజాశక్తి - కోయిలకుంట్ల

ఉపాధి సమస్యలపై ఈనెల 15వ తేదీన ఉపాధి కూలీల ధర్నాను నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వ్యకాసం ఆధ్వర్యంలో కోయిలకుంట్లలోని రూరల్ వాటర్ స్కీమ్ చెరువు నందు పనిచేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి ఉపాధి సమస్యలు అడిగి తెలుసుకుని, సమస్యలతో కూడిన కరపత్రం కూలీలకు పంచారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2023 -24 బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి రూ.30 వేల కోట్లు తగ్గించడం అన్యాయం అన్నారు. పాత విధానాన్ని కొనసాగించకపోతే దేశ వ్యాప్తంగా పోరాటం చేస్తామని అన్నారు.ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములమ్మ, మధు, రవి ,బాలస్వామి, ఉపాధి కూలీలుపాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనలో పాలిటెక్నిక్ కళాశాల సువర్ణ అవకాశం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎంతో ఘన చరిత్ర ఉన్న నంద్యాల ప్రభుత్వ ఇఎస్‌సి పాలిటెక్నిక్ కళాశాల చరిత్రలో ఒక సువర్ణ అవకాశాన్ని లిఖించిందని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. డిప్లమో చివరి సంవత్సరం చదువుతున్న చేసుకున్న విద్యార్థులకు నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ కంపెనీలలో 210 మంది విద్యార్థులకు 295 ఉద్యోగాలు లభించాయి. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవి పాల్గొని కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులను, ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పనకు చేస్తున్న కృషిని కళాశాల ప్రిన్సిపల్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో అనేక విప్లవత్మకమైన కార్యక్రమాలను చేపడుతుందని అందులో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ, యువతకు ఉద్యోగాలను కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని వారి సేవలను కొనియాడారు. ఇందులో భాగంగానే నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళాలను నిర్వహించి అగ్ర కంపెనీలలో 210 మంది విద్యార్థులకు 295 ఉద్యోగాలను కల్పించడం ఒక చారిత్రాత్మక కార్యక్రమని ఎమ్మెల్యే అభిప్రాయం పడ్డారు. భవిష్యత్తులో అనేకమంది విద్యార్థులకు ఉద్యోగాలను కల్పించేందుకు కళాశాల కృషి చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస ప్రసాద్, నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, వైఎస్ఆర్సిపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



గంజాయి స్వాధీనం

-11 మంది నిందితులు అరెస్ట్

- పరారీలో మరో పదిమంది

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ మండలంలోని ఆర్. కృష్ణాపురం సమీపంలో ఉన్న కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద గంజాయి పంపకాలు చేసుకుంటున్న ఏడు మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1230 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డిఎస్పి వెంకటరామయ్య విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం ఆయన రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు యువతను నిర్వీర్యం చేస్తున్న నార్కోటిక్ డ్రగ్స్ గంజాయి నిరోధక చర్యలలో భాగంగా ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో గంజాయిపై ప్రత్యేక దృష్టి సారించిన్నట్టు తెలిపారు. అందులో భాగంగా రాబడిన సమాచారం మేరకు శుక్రవారం ఆర్ కృష్ణాపురం నుండి కొండంపల్లెకు వెళ్లే రహదారిలో కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో గంజాయిని పంచుకుంటున్న ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అంబటి మద్దిలేటి రెడ్డి, పట్నం రాఘవేంద్ర, దుత్తలూరు దస్తగిరి, వడ్డే బాల నరసింహుడు, హుస్సేన్ వలి, పత్తి రాముడు లను అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఏడుగురు నిందితులు నేరం ఒప్పుకోవడం జరిగిందన్నారు. ఏడుగురు నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు పెద్ద కందుకూరు మెట్ట వద్ద ఉన్న కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన పగడాల శివుడు, అహోబిలం గ్రామానికి చెందిన పెనుగొండ శివప్రసాద్, షేక్ అల్లాబకాష్, బొంతల నారాయణ అనే వాళ్ళనుండి 1150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం 2.380 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పగడాల శివుడు ఇచ్చిన వివరాల మేరకు ఇంకా పది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుంటామని వారు పరారీలో ఉన్నారన్నారు. ఈ దర్యాప్తులో మంచి ప్రతిభ కనబరిచిన ఆళ్లగడ్డ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, రూరల్ ఎస్సై నరసింహులు, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, చాగలమర్రి ఎస్సైలు తిరుపాలు, సత్యనారాయణ, రమణయ్య, ఏఎస్ఐ సురేష్ రెడ్డి, పీసీలు వేణుగోపాల్, భాస్కర్, మధు, హోంగార్డ్ చంద్రబాబు లను డిఎస్పి అభినందించారు.



నిందితులను చూపుతున్న డిఎస్పి, సీఐ తదితరులు

రైతులు సహకరిస్తే పంట కాలువలు పూర్తి : ఆర్‌డిఓ

ప్రజాశక్తి - కొత్తపల్లి

జి పుల్లారెడ్డి చెరువు పంట కాలువల నిర్మాణం పూర్తి కావాలంటే రైతులు సహకరించాలని ఆత్మకూరు ఆర్డీవో దాసు రైతులకు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంబంధిత రైతులకు జి పుల్లారెడ్డి చెరువు నుంచి సాగునీరు అందాలంటే పంట కాలువల నిర్మాణం సకాలంలో పూర్తి కావాలన్నారు. రైతులు సహకరించి పంట కాలువల నిర్మాణాన్ని పూర్తయ్యే విధంగా అధికారులకు సహకరించాలి అన్నారు. పొలాల సాగునీరు కోసం కుడి ఎడమ కాలవ నిర్మాణాలు చేపటాల్సి ఉందన్నారు. కాలువ నిర్మాణాలకు సుమారు 17 ఎకరాల భూమి అవసరం ఉందన్నారు. రైతులు సహకరిస్తే ప్రభుత్వం నుంచి పుల్లారెడ్డి ట్రస్టు ద్వారా పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు ప్రభుత్వం ఇచ్చే రూ.8 లక్షల నష్టపరిహారం సరిపోదని రూ.15 లక్షల నష్టపరిహారం ఇస్తేనే భూములు ఇస్తామన్నా రు. అధికారులకు రైతులకు నష్టపరిహార విషయంలో కుదరకపోవడంతో రైతుల సమస్యను జిల్లా ఉన్నతాది . కారులకు తెలియజేస్తామని ఆర్డీవో రైతులకు తెలిపారు.



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

హామీలు నెరవేర్చిన ఘనత వైసిపిదే

- ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని మర్రికుంట తండా, మన్యనాయక్ తాండ, ఇస్రా నాయక్ తండాల్లో శుక్రవారం గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామి రెడ్డి అవుకు మండలం వైసిపి కన్వీనర్ కాటసాని తిరుపాలిరెడ్డిలు తండాల్లో గడపగడపలో తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివ రించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం మేర నెరవేర్చిన ఘనత ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని కొనియాడారు. శాసనసభ్యులు తాండల్లోకి రావడంతో గ్రామంలోని ప్రజలు ఆయనకు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో అజాం ఖాన్, ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మో హన్ రెడ్డి, వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నేడు అంగన్వాడి వర్కర్లకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-డోన్

అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు శనివారం నంద్యాలలో జరగబోయే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని డోన్ ఐసిడిఎస్ సిడిపిఓ ఎస్ షంషాద్ బేగం కోరారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని డిఆర్ఓ కార్యాలయం నందు దరఖాస్తు చేసుకున్న డోన్ ప్యాపిలి మండలాల అభ్యర్థులు హాజరుకావాలని కోరారు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకువెళ్లాలని సూచించారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం గ్రామానికి చెందిన మద్దిలేటి (40) చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు నందివర్గం ఎస్సై రామాంజ నేయరెడ్డి శుక్రవారం తెలిపారు. మండలంలోని నందవరం గ్రామ పొలాలలో మద్దిలేటి మానసికస్తి పరిస్థితి సక్రమంగా లేక జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



చెట్టుకు వేలాడుతున్న మృతదేహం



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి

బాధ్యతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలి

- డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి-డోన్

సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు బాధ్యతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డోన్ మండలంలోని కొత్తకోట గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా డోన్ ఎంపీపీ కమలాపురం రేగటి రాజశేఖర్ రెడ్డి తనిఖీ చేసి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై,సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్ల పనితీరును ప్రజలకు అందిస్తున్న సేవలపై గ్రామ ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా విధులు సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు విధుల యందు సమయపాలన పాటించాలని,ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ ఎం. శ్రీరాములు డోన్ జెడ్పీటీసీ బద్దల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వెదురు వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

వెదురు వేలంపాటల్లో రూ 4.80 లక్షల ఆదాయం : డిఎఫ్ఓ

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన వెదురు వేలం పాటల్లో రూ 4,80,900 లక్షల ఆదాయం వచ్చినట్లు డీఎఫ్ఓ వినీత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురు సేకరణలో ఆలస్యం అయినందువలన మొదటి విడతగా రెండవ తరగతి వెదుర్లు13 500 సేకరించి వేలం నిర్వహించగా రూ 4,80,900 వచ్చిందని ఆయన తెలిపారు. డిపో ఫారెస్టర్ శ్రీపతి నాయుడు, డిప్యూటీ రేంజర్ ముర్తుజా వలి , డిపోఫారెస్టర్ నాగరాజు, ఏరియా ఫారెస్టర్లు పెద్దన్న, రాణమ్మ, మక్తర్ భాష మేస్త్రీలు కిట్టు, నరసింహ, సాయి, కాంట్రాక్టర్,కొల్లంపుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

ప్రజాశక్తి - బేతంచర్ల

మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు పశువుల మేత కోసం వేసుకున్న గడ్డివాములకు నిప్పు పెట్టడంతో గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఎంబాయ్ గ్రామానికి చెందిన చిక్క పరమేశ్వరప్ప, బసవరాజు అనే రైతులు పశువుల మేత కోసం వేసుకున్న గడ్డివాములకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గడ్డివాములు కాలిపోయి దాదాపు ఒక లక్ష 30 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని స్థానిక రైతులు ప్రజలు కోరారు.

ఆడిట్ పాత బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్

ఆడిట్ పాత బకాయిలు చెల్లించాలని ఎన్ఆర్‌జిఎస్ ఏపీడి శ్రీవిద్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణములోని పొదుపు భవనములో, డోన్ డివిజన్ పరిధిలోని డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, సంజామల కోవెలకుంట్ల, తదితర మండలాల్లో ఎన్.ఆర్.జి.ఎస్.లో జరిగిన పనులలో ఆడిట్ జరిగాయి. వాటిలో భాగంగా టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీర్లు అధికారులకు సమావేశం నిర్వహించి, పాతబకాయిలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 విడుదలగా జరిగిన సోషల్ ఆడిట్లో, అవక తోకలు, జరిగిన వాటిలో భాగంగా రికవరీ బకాయిలు ఉన్నాయి. తప్పకుం డా రికవరీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సోషల్ ఆడిట్ అధికారులు పకీరప్ప, సాదిక్ బాషా గౌస్ మొద్దీన్, ఇంజనీర్ అసిస్టెంట్లు మబ్బులు హుస్సేన్, తిమ్మరాజు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇసుకను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్

జగనన్న ఇళ్ల నిర్మాణాలకు ఇసుకను అందిస్తాం

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

జగనన్న కాలనీలలో నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుకను ఇబ్బందులు లేకుండా అందించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఉడుములపాడు,దొరపల్లె జగనన్న కాలనీలలో నిర్మిస్తున్నటువంటి ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఇసుక పంపిణీ కార్యక్రమంను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పంపిణీ విధానం గురించి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇసుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు కొట్రికె హరికిషన్,ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్,పట్టణ యూత్ ప్రెసిడెంట్ ఆర్ఇ రాజవర్ధన్,వైయస్సార్ సిపి నాయకులు రైల్వే నాయుడు,హౌసింగ్ ఏఈ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు కొలిమిగుండ్ల విద్యార్థులు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల





జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు కొలిమిగుండ్ల జడ్పి ఉన్న పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఉదయ్, తేజలు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూనియర్ త్రో బాల్ పోటీలలో ఈనెల 2వ తేదీన నెల్లూరు జిల్లా వింజమూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ త్రో బాల్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచారని తెలిపారు. ఈనెల12 తేదీ నుండి17 తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించబోయే జూనియర్ జాతీయస్థాయి త్రో బాల్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్షావలి తెలిపారు. ఎంపికైయ విద్యార్థులను పలువురు అభినందించారు.

ఆటో కార్మికులకు యూనిఫామ్ పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని జంబులా పరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపంలో నంద్యాల టు పాణ్యం తిరిగే ఆటో కార్మికులకు మేడే వేడుకల్లో భాగంగా శుక్రవారం డి.ఎస్.పి, ఆర్టీవో చేతుల మీదగా 30 మంది ఆటో కార్మికులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, నాయకులు నారాయణరెడ్డి, పీఎం రమేష్‌లు కార్మికుల సమస్యలు వివరించారు. ముఖ్య అతిథులు డి.ఎస్.పి మహేశ్వర రెడ్డి, ఆర్టీవో శివారెడ్డి మాట్లాడుతూ నంద్యాల టు పాణ్యం తిరిగే ఆటో కార్మికులు మంచి కార్యక్రమం నిర్వహించినారు అందుకు అభినందిస్తున్నా మన్నారు. పట్టణములోని అన్ని సెంటర్లలో ఉన్న ఆటో కార్మికులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆటో కార్మికులు మద్యం సేవించి ఆటోలు నడపరాదని,ఓవర్ లోడ్‌తో ప్రయాణికులను ఎక్కించుకొని ఆటోలు నడప రాదని, ఓవర్ స్పీడ్ తో ఆటోలు నడపరాదని,ఆటోలో ఎక్కిన ప్యాసింజర్లతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి తమ తమ గమ్యస్థానాలకు చేర్చాలని అన్నారు. కొంతమంది ఆకతాయిలు ఆటోలను బాడుగలకు తీసుకుని అరాచకాలకు పాల్పడుతున్నారని, అటువంటి వారితో జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నంద్యాల టు పాణ్యం తిరిగే ఆటో కార్మికులు కోటీశ్వరరావు, విలియస్,హుస్సేన్ అయ్య,కొళాయి,మహేష్,రంగా,మద్దిలేటి,పవన్,ఏ పవన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



యూనిఫామ్ పంపిణి చేస్తున్న దృశ్యం

9 నుండి మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈనెల 9వ తేదీ నుండి 25వ తేదీవరకు మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగు తుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రామలక్ష్మి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రవ్వలకొండ మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ రామలక్ష్మి విలేకరుల తో మాట్లాడుతూ ఐదవ తరగతి పూర్తి చేసి 2023-24 విద్యా సంవత్స రానికి ఆరవ తరగతిలో చేరే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఆధారంగా రిజర్వేషన్లకు అనుగుణంగా ప్రవేశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని బనగానపల్లె మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఓసి, బీసీ విద్యార్థులకు 150 రూపాయలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 75 రూపాయలు ఆన్‌లైన్‌లో చెల్లించి అప్లై చేసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 11న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓసి, బిసి విద్యార్థులు 01-09-2011 నుండి 31-08-2013 సంవత్సరాల మధ్యలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01-09-2009నుండి 31-08-2013 సంవత్సరాల మధ్యలో జన్మించి ఉండాలని తెలిపారు.

రుద్రవరం: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సంగేపు నాగేశ్వరావు తెలిపారు. జూన్ 21న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు మోడల్ స్కూల్‌లో పరీక్ష నిర్వహించబడును అని ఆయన అన్నారు. **కొలిమిగుండ్ల**: ఈనెల నెల 9వ తేదీ నుండి 25వ తేదీవరకు మోడల్ స్కూల్ లో ఆరవ తరగతి ప్రవేశానికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రసేనరెడ్డి తెలిపారు. శుక్రవారం కొలిమిగుండ్లలోని మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ చంద్రసేనరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఐదవ తరగతి పూర్తి చేసి 2023- 24 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో చేరే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఆధారంగా రిజర్వేషన్లకు అనుగుణంగా ప్రవేశాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని కొలిమిగుండ్ల మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఓసి,బీసీ విద్యార్థులకు 150 రూపాయలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 75 రూపాయలు ఆన్ లైన్ లో చెల్లించి అప్లై చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 11న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాల కోసం ఈ నెంబర్లను9492851916, 90149 89491, 9441234842 సంప్రదించాలని ఆయన తెలిపారు. **పాములపాడు:** ఆరో తరగతికి దరఖాస్తు చేసుకో వాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నాగ రవీంద్రుడు తెలి పారు. జూన్ 11న రాష్ట్రవ్యాప్తంగా ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని కోరారు.



నారా లోకేష్ పాదయాత్రలో నాయకులు



పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే బీసీ

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. శుక్రవారం నారా లోకేష్ పాదయాత్ర పాణ్యం నియోజకవర్గం పెద్దకొట్టాల గ్రామ శివారు విడిది కేంద్రం నుంచి ప్రారం భమైన పాదయాత్రలో నారా లోకేష్‌కు సంఘీభావం తెలుపుతూబీసీ జనార్దన్ రెడ్డి అడుగులో అడుగు వేస్తు పాదయాత్ర నిర్వహించారు.



యువగళంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ : రాష్ట్ర భవిష్యత్తు, యువత భవిష్యత్తు కోసం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ పాల్గొన్నారు. గత 23 రోజులుగా లోకేష్ యువగళం పాదయాత్రలో మాజీమంత్రి భూమా అఖిలప్రియ నిరాటంకంగా పాదయాత్రలో పాల్గొన్నారు. శుక్రవారం లోకేష్ పాదయాత్ర పాణ్యం నియోజకవర్గంలో కొనసాగి ంది. భూమా అఖిలప్రియ లోకేష్‌కు సంఘీ భావంగా అడుగులో అడుగు వేస్తు పాదయాత్ర నిర్వహించారు.

బెస్తలను ఎస్‌టి జాబితాలో చేర్చండి

పాణ్యం : బెస్తల సమస్యలు పరిష్కరించాలని జి. ఓ.నంబర్ 217 ను రద్దుచేయాలని, బెస్త కులస్తులను యస్‌టి జాబితాలో చేర్చాలని, అదేవిధంగా చేపల వేట నిషేధ సమయంలో మత్స కారంబరోసా ఉత్తరాంధ్రా,కోస్తాంధ్ర వారికే కాకుండా రాయలసీమ వాసులకు కూడా వర్తింప చేయాలని, బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయాలని, సంక్షేమ పథకాలలో 40 శాతం రాయితీ 70 శాతం రాయితీ పెంచాలని బెస్త సాధికార కమిటీ నంద్యాల పార్లమెంట్ సభ్యులు ఇప్ప సుధాకర్, ఎం.పి.టి.సి. సభ్యులు రంగ రమేష్,వినోద్, పానికేశం,పెద్ద బాలుడు తదితరులు నారా లోకేష్‌కు పాదయాత్రలో వినతిపత్రం సమర్పించారు.



నేడు పది పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదో తరగతి పరీక్ష ఫలితాలను శనివారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేస్తారని, ఉదయం 11 గంటలకు మంత్రి చేతుల మీదుగా ఫలితాలను విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టరేట్ నుండి అధికారిక ప్రకటన వచ్చిన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. జిల్లాలో దాదాపు 22,661 మంది విద్యార్థులు పది పరీక్షలు రాశారు. వీరి భవిష్యత్తు నేడు తెలనుంది..

ఘనంగా సుంకులమ్మ అమ్మవారి జాతర

- పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా

ప్రజాశక్తి - మహానంది



మహానంది గ్రామంలో సుంకులమ్మ అమ్మవారి జాతర మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామస్తులు బోనాలతో, ఊరేగింపుగా వెళ్లి సుంకులమ్మ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వర రెడ్డి, మహానంది మండల వైస్సార్సీపీ నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, భూమ సుబ్బరామయ్య, మహానంది ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, పాలకమండలి చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు,వైసిపి కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయండి

- మాల మహానాడు డిమాండ్

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని గిద్దలూరు గ్రామానికి చెందిన మద్దిరాల లలితమను కులం పేరుతో దూషించి పంట పొలమును పొలంలో ఉన్న పైపులకు బోరుకు నిప్పు పెట్టి ధ్వంసం చేసిన అదే గ్రామానికి చెందిన పరమేశ్వర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి, మాల మహానాడు నాయకులు తిరుపేలు, సైమన్ ముక్కమల్ల బెంజిమెన్, తదితరులు డిమాండ్ చేశారు.



(సిఐటియు జెండాలు ఎగురవేస్తున్న నాయకులు)

మోడీ విధానాలను వ్యతిరేకించండి

ప్రజాశక్తి - ఆత్మకూరు

మోడీ ప్రభుత్వ కార్పోరేట్ విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం మండల కార్యదర్శి నరసింహ నాయక్, జిల్లా నాయకులు రణధీర్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని కరివేన గ్రామంలో 137వ మే డే వారోత్సవాలలో భాగంగా మండల నాయకులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలన్నారు. నిత్యావసరాల ధరలను అదుపులో ఉంచాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని కల్పించి, రోజుకు 600 కూలీ చెల్లించాలన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలు అమలు చేయాలని, ప్రత్యేక హొదా సాధనకై అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు బీజేపీ విధానాలపై పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మా భాష, సుధాకర్, రాము నాయక్, సురేంద్ర, వెంకటేశ్వర్లు, కరివేన ప్రజలు భూపాల్, సుధాకర్, తిమ్మయ్య, పుల్లయ్య, ఆటో కార్మికులు వెంకటేశ్వర్లు, భాష, మద్దిలేటి పాల్గొన్నారు.

ఎస్పై ఆధ్వర్యంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



విగ్రహ ప్రతిష్టలకు పోలీసు బందోబస్తు

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని గ్రామాలలో విగ్రహ ప్రతిష్టలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు ముచ్చుమారి ఎస్పై నాగార్జున గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడారు. పాత ముచ్చుమర్రి గ్రామంలో జంబులమ్మ విగ్రహ ప్రతిష్ట , సంకిరేణిపల్లే గ్రామంలో సుంకులమ్మ విగ్రహ ప్రతిష్టకు పూర్తిస్థాయి బంధ భక్తులు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఆత్మకూరు డిఎస్పి శ్రీనివాస్, నందికొట్కూరు రూరల్ సీఐ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విగ్రహ ప్రతిష్టలు ఇటువంటి అవాంఛనీయుల సంఘటనలు జరగకుండా అల్లర్లు జరగకుండా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విగ్రహ ప్రతిష్టలు భక్తి శ్రద్ధతో ప్రశాంతంగా జరుపుకోవాలని అటువంటి తొక్కిస్లాటలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు అల్లర్లకు పాలు పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామాలలో పోలీస్ కవాతును నిర్వహించారు.

గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన

ప్రజాశక్తి - వెలుగోడు



నిరసన చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్మికులు కార్యాలయం ముందు సిఐటియు మండల కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఎవ్వరెవ్వరు ఎప్పటి నుండి విధులు నిర్వహిస్తున్నారో ధ్రువీకరణ పత్రం (సర్టిఫికెట్) ఇవ్వాలని పంచాయతీ సెక్రటరీ హరిలీలకు వినతి పత్రం అందించారని అన్నారు. పంచాయతీ సెక్రటరీ హరిలీల మాత్రం ఎవరెవరు ఎప్పటినుండి విధులు నిర్వహిస్తున్నారో తమకు తెలియదని, తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు మాత్రమే ఇస్తానని చెప్పడంలో అంతర్యం మేమిటో అర్థం కావడం లేదని అన్నారు. కార్మికుల డిమాండ్ ఒప్పుకోక పోతే అత్యవసరమైన తాగునీరు, విద్యుత్తు నిలుపుదల చేయడానికి సిద్ధమని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు హెచ్చరించారు. పంచాయతీ సెక్రటరీ హరి లను ప్రజాశక్తి వివరణ కోరగా ఎవ్వరిని ఉద్దేశించి ఏమీ మాట్లాడలేదని కేవలం వారు అడిగిన ధ్రువపత్రాలు పరిశీలించి ఇవ్వడానికి కాస్త సమయం కావాలని తెలిపారని అన్నారు.

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి-డోన్



వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులను ఆదరించాలని హోసన్నా వృద్ధాశ్రమ నిర్వాహకులు జాన ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీరామనగర్‌కి చెందిన టిఇ మాధవ గౌడ్ తండ్రి టిఇ నాగేంద్ర గౌడ్ వర్ధంతి సందర్భంగా వైయస్ నగర్‌లోని ఉన్న హోసన్న వృద్ధాశ్రమంలోని ఉండే వృద్ధులకు భోజనాలను ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా జాన ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజంలో సమయానికి తగ్గట్టుగా సేవ అలవర్చుకోవాలని కోరారు. చేసేది చిన్న సహాయం అయినా చిరకాలం గుర్తుండిపోతుందన్నారు. వృద్ధుల పట్ల జాలి,దయా, ఆదరణ చూపాలని కోరారు. అనంతరం తండ్రి వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు భోజనాలు అందించినందుకు టిఇ మాధవ గౌడ్ తండ్రికు కృతజ్ఞతలు తెలిపారు.

బేతంచెర్ల:ప్రతి ఒక్కరూ సమాజ సేవలో పాలుపంచుకోవాలని బేతంచెర్ల మండలం సబ్ రిజిస్టర్ అధికారి అబ్దుల్ కరీం అన్నారు. శుక్రవారం నాడు అబ్దుల్ కరీం యూఎస్ఏలో ఉంటున్న తన స్నేహితుడు అయిన హరి పిల్లల పుట్టినరోజు సందర్భంగా బేతంచెర్ల కర్నూల్ రోడ్‌లోని అయ్యల చెరువులో గల మిస్పా వృద్ధాశ్రమానికి వంట సామాగ్రిని, సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ కరీం మాట్లాడారు.

11న మందకృష్ణ పర్యటన

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈనెల 11 తేదీన కర్నూలు పర్యటనకు వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా కన్వీనర్ శివ నారాయణ కోరారు. శుక్రవారం మండలంలోని కటిక వాణి కుంట, యాగంటి పల్లె, పాతపాడు, పత్తి నగరం, సాదు కొట్టం గ్రామంలో మహాజన సోషలిస్టు పార్టీ, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జయప్రదం చేయాలని, గ్రామాలలో సమా వేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టార్గెట్ -50, గో టూ విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీన కర్నూలు ఉమ్మడి జిల్లా సదస్సుకు మందకృష్ణ రావడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి మండలం గ్రామం నుండి మాదిగలు, మాదిగ ఉప కులాలు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు.



వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి

- కౌన్సిలర్ సింగారి నాగిని రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



వార్డులో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ నాగిని రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. శుక్రవారం మునిసిపల్ కమిషనర్ సి. రవిచంద్రారెడ్డితో కలిసి ఆమె 36 వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. డ్రైనేజీ కాలువల శుభ్రం చేయడంతో పాటు వాటిలో నేటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. కార్యక్రమం లో మునిసిపల్ డి ఈ శానిటరీ ఇన్స్పెక్టర్, 36 వార్డు రామనాథ రెడ్డి నగర్ నందు వార్డు కౌన్సిలర్ తో, వార్డు సచివాలయ సిబ్బందితో వాలంటీర్లతో కలిసి వార్డు లో ఉన్న శానిటేషన్, నీటి సమస్యల ను నాగిని రెడ్డి పరిశీలించారు.



ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

పట్టణంలోని రోటరీ క్లబ్ నందు బుద్ధుడు జయంతిని పురస్కరించని బుద్ధ పౌర్ణమను 'ది బుద్దిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా' అధ్యక్షులు రెడ్డిపల్లె ఓబయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా క్రిష్ణారెడ్డి, నరసింహ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధం మొదటి నుండి ఏవిధంగా అభివృద్ధి చెందిందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు, పౌర హక్కుల సంఘం నాయకులు కరీం బాషా, బీసీ సంఘం నాయకులు వడ్డే సుబ్బరాయుడు, పెయింటర్ సుబ్బయ్య,వాసు, రాములమ్మ, తిరు పాలు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన సర్పంచ్

బండి ఆత్మకూర్: మండలంలోని ఎర్రగుంట్ల గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం సర్పంచి కాలురి శ్వేత కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ వేసవికాలంలో వలసలు పోకుండా ఇక్కడే ఉపాధి పనులకు వెళ్తూ తమ కుటుంబాలను పోషించుకోవాలని ఈ పనుల ద్వారా గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని ఆమె కోరారు. పంట కాలువలు పూడిక తీయడం వాగులో వంకల్లో ఉన్న ముళ్లపదలను తొలగించి సాగునీరు సక్రమంగా పోరా ఎందుకు వీలుగా తయారు చేయడం ఇలాంటి పనులతో ఉపాధి పొందవచ్చు అని చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కాలూరి ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

శాతనకోటలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - నందికొట్కూరు

మండలంలోని శాతనకోట గ్రామంలో సర్పంచ్ జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో శాంతిరాం లేజర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరంను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్ గౌడ్,వెంకటేష్, రంజిత్,భరత్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశేలక్షేత్రంలో గిరి ప్రదక్షణ

ప్రజాశక్తి - శ్రీశైలం

లోక కళ్యాణం కోసం శ్రీశైలంలో దేవస్థానం నిర్వహించే పూజలో భాగంగా పౌర్ణమి పురస్కరించుకొని శుక్రవారం శ్రీశైలం గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహించడం జరిగింది. గిరి ప్రదక్షిణ సేవా కార్యక్రమంలో భాగంగా స్వామి అమ్మ వల్ల ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో వారిని ఏర్పాటు చేసి గిరి ప్రదక్షిణ లో భాగంగా పల్లకిలో స్వామి అమ్మవార్లకు శుభమూర్తులను రాజగోపురం గుండా ప్రధాన విధుల్లోకి ప్రవేశింప చేసి నంది గుడి అక్కడి నుండి గంగా గౌరి సదన్ మల్లికార్జున సదన్ టోల్గేట్ రింగ్ రోడ్డు మీదుగా పుష్కర్ణి వద్దనుండి మంగళ వాయిద్యాల మధ్య తిరిగి ఆలయంలోకి గిరి ప్రదర్శన కార్యక్రమాన్ని సుమారు 6 కిలోమీటర్లు ఈ ప్రదర్శన కార్యక్రమం జరిగింది. లోక కళ్యాణ కోసం నిర్వహించే పూజల్లో భాగంగా శుక్రవారం భ్రమరాంబ దేవికి ప్రత్యేక పూజలు ఊయల సేవా కార్యక్రమాన్ని పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా గ్రామ దేవత అంకాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మల్లమ్మ జయంతి పూజలు

శ్రీశైలం క్షేత్ర మల్లికార్జున స్వామి భక్తులలో ఒకరైన మల్లమ్మ జయంతి ఉత్సవాలను శుక్రవారం నిర్వహించారు. శ్రీశైలం మల్లన్నకు పరమ భక్తురాలైన మల్లమ్మ జయంతిని మల్లమ్మ కన్నీరు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మల్లమ్మ విగ్రహం వద్ద, ఆలయ ప్రాంగణంలోని మల్లమ్మ జయంతి ఉత్సవాలను కార్యక్రమాలను నిర్వహించారు.

గ్రామ సచివాలయాల తనిఖీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని పలు సచివాలయాలను ఎంపీడీవో సుబ్బారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. మండలంలోని పేరాయి పల్లే, జి జంబులదిన్నె, మిట్టపల్లే సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది అందరూ అటెండెన్స్ బయోమెట్రిక్ వేయాలన్నారు. ఎస్డిజి సర్వే, జిఎస్డబ్ల్యూఎస్ కార్యక్రమాలపై గ్రామ సచివాలయ అధికారులతో సమీక్ష నిర్వహించి వారికి సూచనలు అందజేశారు.

